మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఆర్టీసీ దసరా ధమాకా బహుమతుల తేదీలలో మార్పు

**హుస్నాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త :**
బతుకమ్మ, దసరా పర్వదినాలను పురస్కరించుకుని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి అందించనున్న దసరా ధమాకా బహుమతుల తేదిలను గతంలో ప్రకటించిన తేదీలలో మార్పులు చేస్తున్నట్లు రీజినల్ మేనేజరు సుచరిత ప్రకటన విడుదల చేసినట్లు హుస్నాబాద్ బస్‌డిపో మేనేజరు వెంకటేశ్వర్లు తెలిపారు.గతంలో ఈ తేదీలను ఈనెల 21నుండి 23 వరకు తిరిగి 28 నుండి 30వరకు ప్రయాణించే వారికి మాత్రమే వర్తిస్తుందని తెలిపారని మారిత తేదీల ప్రకారం ఈనెల 18 నుండి 30 వరకు ప్రయాణించే వారందరికి ఈ ధమాకా బహుమతుల ఆఫర్ వర్తిస్తుందన్నారు.కావున ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్టాండ్‌లో అమర్చబడే లక్కిడ్రా బాక్సులలో ప్రయాణం అనంరతం టికెట్ వెనుక పేరు ఫోన్ నంబర్ రాసి వేయాలని సూచించారు.ఈ లక్కిడ్రాలో విజేతలుగా నిలిచే 5గురు మహిళలతో పాటు మరో 5గురు పురుషులకు ఒక్కోక్కరికి రూ 9వేల 900ల చొప్పున నగదు బహుమతిగా అందిచనున్నట్లు తెలిపారు.

## నవధాన్యాలతో దుర్గాదేవి చిత్రం



**గజ్వేల్, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):** దుర్గాదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నవధాన్యాలతో దుర్గాదేవి ప్రతిరూప చిత్రాన్ని గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి రామరాజు 5 రోజులుగా శ్రమించి అత్యంత అద్భుతంగా చిత్రించి మంగళవారం రామకోటి కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవ త్సరం అమ్మవారి చిత్రాన్ని కొత్త రకంగా చిత్రిస్తున్నట్లు తెలిపారు. దుర్గాదేవి నవరాత్రులు భక్తులు భక్తి శ్రద్ధలతో మాల ధరించి అమ్మవారిని మనసారా కొలుచు కుంటారని తెలిపారు. మహిళలు అందరూ అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించుకుంటారని, భజనలతో అమ్మవారిని వేడుకుంటా రని తెలిపారు. భక్తుల సందర్శనార్థం ఈ చిత్రాన్ని రామకోటి కార్యా లయంలో తొమ్మిది రోజుల పాటు ఉంచబడుతుందన్నారు.



సిడిని ఆవిష్కరిస్తున్న మంత్రి హరీష్‌రావు

### గజ్వేల్‌లో సిఎం కెసిఆర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలి : మంత్రి హరీష్‌రావు

**గజ్వేల్, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):** ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని రైతుబంధు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీం దర్, పార్టీ మర్కుక్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు రూపొందించిన 2023 ఎన్నికల ప్రచారం పాటల సిడిని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో సిఎం కెసిఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా ఉండి సిఎం కెసిఆర్ విజయం కోసం కృషి చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల లో తీర్చిదిద్దిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందని, త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల నాయకులకు డిపాజిట్‌లు గల్లంతు కావడం ఖాయమన్నారు. గ్రామ గ్రామాన కార్యకర్తలు ప్రచారం నిర్వ హించాలని, సిఎం కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి అందాయా లేదా అని ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి పండరి రవీందర్‌రావు, ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్‌రెడ్డి, లింగారెడ్డిపల్లి ఉపసర్పంచ్ తోట శ్రీనివాస్‌గుప్త పాల్గొన్నారు.

### జిల్లా, రాష్ట్ర స్థాయి ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మిం పోటీలకు ఆహ్వానం : సీపీ శ్వేత

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు శ్రమించి అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలలో విద్యార్థులతో పాటు ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీ శ్వేత్ కోరారు. మంగళవారం అమె మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం(ఫ్లాగ్ డే) పురస్కరించుకొని జిల్లా పరిధిలోని విద్యార్థు లకు, యువతకు, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లకు ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిలిమ్‌కి సంబంధించిన తెలంగాణ రాష్ట్ర పోలీసు అధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలలో పోలీసు ఫ్లాగ్ డే పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 31 వరకు నిర్వహించే పలు కార్యక్రమాలలో భాగంగా పోలీసు త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన తక్కువ సమయం (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ పెన్ డ్రైవ్‌లో వేసుకొని రావాలన్నారు. మూడు ఫొటోలు ఈనెల 22లోగా పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో పిఆర్‌ఓకు అందజేయాలన్నారు. షార్టు ఫిలిమ్స్, ఫోటోలు రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాలలో పోలీసు కీర్తి, ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2002 నవంబర్ నుంచి ఈ యేడు 2023 అక్టోబర్ వరకు తీసిన ఫోటోలు ఉండాలన్నారు. షార్ట్ ఫిల్మిం ఫోటో గ్రాఫ్‌పై ఏవైనా సందేహాలు ఉంటే పిఆర్ఓ సెల్ నంబరు 8712581867ను సంప్రదించాలన్నారు.

### ఎంపిడివో కార్యాలయాన్ని జడ్పీ సిఇవో ఆకస్మిక తనిఖీ



గజగట్లపల్లిలో పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో శైలేష్

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 17,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట ఎంపి డీవో కార్యాలయాన్ని జడ్పీ సీఈవో శైలేష్ కుమార్ మంగళవారం ఆక స్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాల యంలోని రికార్డులను పరిశీలించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూ రైన నిధులు,ఖర్చులకు సంబంధించిన వివరాలను ఆయన ఎంపీడీవో ప్రవీణ్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండల పరిధి గజగట్లపల్లిలో పంచాయతీ కార్యాలయాన్ని తనిఖి చేసి రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే సంహించేది లేదన్నారు. కార్యక్రమంలో సర్పంచి మీనా, పంచాయతీకార్యదర్శి సంతోష్ ఉన్నారు.

### డెంగ్యూ లక్షణాలు..ముందు జాగ్రత్తలు పాటించాలి

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**
పరిసర ప్రాంతాలను ప్రజలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకో వాలని మలేరియా అధికారులు కుమారస్వామి, విజయేందర్ అన్నారు. మంగళవారం మండల పరిధి గజగట్లపల్లి గ్రామంలో వారు పర్యటిం చారు. ప్రజలకు డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. గ్రామా నికి చెందిన సుజాతకు కొన్ని రోజుల నుండి జ్వరం తగ్గకపోవడంతో అనుమానం వచ్చిన వైద్యసిబ్బంది రక్త నమూనాలను సేకరించి ఏరియా ఆసుపత్రి ల్యాబ్ పంపించారు. ఈ పరీక్షలలో డెంగ్యూ లక్షణాలు ఉన్నా యని నిర్థారణ కావడంతో వారు సుజాత ఇంట్లోని నీటిని పరిశీలిం చారు. గ్రామంలో దోమల నివారణ మందులను పిచికారి చేయించారు. నీటి తొట్టిలను రెండు రోజులకు ఒకసారి శుభ్రం చేసుకోవాలన్నాఉ. పరిసర ప్రాంతాలలో నీరు నిలువ ఉంచకుండా చూసుకోవాలన్నారు. నిలువ నీటిలో డెంగ్యూ దోమ గుడ్లను పెట్టి సంతానం అభివృద్ధి చేసుకుంటాయన్నారు. వారం రోజులైన జ్వరం తగ్గకపోయిన అలసట,కండరాల నోప్పి వంటి లక్షణాలు ఉంటే కంగారు పడకుండా వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని వారు సూచించారు. ప్రారంభ దశలోనే డెంగ్యూ వ్యాదిని నిర్మూలించవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాస్, నర్సింలు, ఇమాన్యూయేల్,రిజ్వానా, పంచాయతీ కార్యదర్శి సంతోష్‌లు ఉన్నారు.



గజగట్లపల్లిలో పర్యటిస్తున్న మలేరియా అధికారులు

# రాష్ట్రానికి తలమానికం సిద్దిపేట

- నేను సిద్దిపేటను వదిలి వెళ్తూ ఆరడుగుల బుల్లెట్ హరీష్‌ను అప్పగిస్తే మీ గౌరవాన్ని కాపాడుతున్నారు
- సిఎం కెసిఆర్



ప్రజా అశీర్వాద సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం కెసిఆర్, మాట్లాడుతున్న హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
రాష్ట్రం దేశానికే తలమానికం అయితే సిద్దిపేట రాష్ట్రానికి తలమానికం అవుతుందని సిఎం కెసిఆర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రగతి ప్రజా అశీర్వాద భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట గడ్డను ఎమ్మెల్యే, మంత్రిగా ముందుకు తీసుకపోవడా నికి అనాడు ఎన్నో కష్టాలు పడ్డానని తెలిపారు. మంచి నీటికోసం ఎంతో గోస పడ్డామన్నారు. మిషన్ భగీరథ పథకం ప్రారంభించి నీటిగోస తీర్చుకున్నా మని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో నేను తిరగని పాదయాత్ర చేయని గ్రామం లేదన్నారు. సాగు, తాగునీరు లేని సిద్దిపేట నేడు ప్రత్యేక తెలం గాణ రాష్ట్రంలో అన్ని పథకాలకు స్ఫూర్తిగా నిలుస్తుం దన్నారు. సాగునీరు లేని సిద్దిపేటలో నేడు చెక్ డ్యాంలు దుంఖుతుంటే సంతోషం కలిగిస్తుందన్నారు. త్వరలోనే సిద్దిపేటకు మిని యూనివర్శిటీ వస్తుంద న్నారు. రాబోయే రోజుల్లో హైదారాబాద్ నగరానికి సమీపంలో ఉన్న సిద్దిపేట వజ్రం తునకల తయారు అవుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మంత్రి హరీష్‌రావుకు గత ఎన్నికలో భారీ మెజార్టీ ఇచ్చి రికార్డు నెలకొల్పారని ఈసారి కూడా అదే రికార్డు సిద్దిపేటకు దక్కలన్నారు. సిద్దిపేట గడ్డ రుణం జన్మలో ఏమిచ్చిన తీర్చుకోలేనని తెలిపారు. తాను తెలంగాణ కోసం ఉద్యమం ప్రారంభించి మొదటిసారి ఉప ఎన్నికల బరిలోకి దిగితే సిద్దిపేట ప్రజలు తనను 60 వేల మెజార్టీ అందించి తెలం గాణ విజయానికి పునాది వేశారని తెలిపారు. తాను ఎక్కడ నామినేషన్ వేసిన కొనాయిపల్లి వెంకన్న పాదల వద్ద నామినేషన్ ప త్రాలు పెట్టి నామినేషన్ వేయడానికి వెళ్లానని తెలిపారు. ప్రస్తుతం కామారెడ్డి నుంచి సైతం పోటీచేస్తున్నానని పేర్కొన్నారు. తాను సిద్దిపేటను విడిచివెళ్త అరడుగుల బుల్లెట్ హరీష్ రావు అప్పగిస్తే మీ గౌరవాన్ని కాపాడుతున్నారని తెలిపారు. సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. జన్మభూమిని మించిన స్వర్గం లేదన్నారు. తన చిన్నా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు తన తల్లి అరోగ్యం బాగులేకుంటే ముదిరాజ్ తల్లి తనకు పాలిచ్చిందని పేర్కొన్నారు.

### సిద్దిపేట గడ్డ రుణం తీర్చుకున్నా సిఎం కెసిఆర్
### మంత్రి హరీష్‌రావు

తెలంగాణ సాధించి ప్రజల కలలను నెరవేర్చి సిద్దిపేట గడ్డ రుణం సిఎం కెసిఆర్ తీర్చుకున్నారని మంత్రి హరీష్‌రావు అన్నారు. మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట ప్రజల కలలను నెరవేర్చిన మన మట్టి బిడ్డకు కృతజ్ఞత తెలిపే సభగా ప్రజా అశీర్వాద సభ ఉందన్నారు. సిఎం కెసిఆర్ కారణ జన్ముడు అన్నారు. అనాడు సిద్దిపేటను జిల్లాగా ఏర్పాటు చేయాలని అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఅర్‌కు వినతి పత్రం ఇచ్చిన చేతులతోనే నేడు జిల్లాగా ఏర్పాటు చేశారని తెలిపారు. చరిత్రను తిరగ రాసి 3 ఏళ్లల్లో కాళేశ్వరం పూర్తిచేసి గోదావరి జలాలు తెచ్చి ఈ ప్రాంతాన్ని సిఎం సస్యశ్యామలం చేశారని తెలిపారు. ఒకప్పుడు గంజి, అంబలి కేంద్రా లతో ఉన్న తెలంగాణ నేడు పది రాష్ట్రాలకు అన్నం పెట్టే రాష్ట్రంగా మారిందన్నారు. తెలంగాణను అన్నం పెట్టే రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత సిఎం కెసిఆర్ దేనని తెలిపారు. పచ్చని పంట పొలాలతో కోనసీమ ను తలపించేలా సిద్దిపేట ప్రాంతం మారిపోయింద న్నారు. సాగునీటితో రైతుల్లో అత్మవిశ్వాసం, ధైర్యం పెరిగిందన్నారు. కెసిఅర్ సిఎంగా ఉన్న రైతు బిడ్డ గానే వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. రైతు నాయకుని చేతిలో రాష్ట్రం ఉంది కాబట్టే రైతులకు కొండత అండగా నిలుస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అధికారం ఇస్తే చేయని పనులను సిఎం కెసిఅర్ 10 ఏళ్లలో చేసి చూపించారని తెలి పారు. సిద్దిపేట నుంచి కరువును శాశ్వతంగా తరిమి వేసిన బిడ్డ సిఎం కెసిఅర్ అన్నారు. జన్మ ఉన్నంత వరకు సిద్దిపేట ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. బహిరంగసభలో ఎంపి దామోదర్‌రావు, దుబ్బాక అభ్యర్థి, ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, మధుసూదనచారి, టి.వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజా శర్మ, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజ నర్సు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గూడెం మహిపాల్‌రెడ్డికే మద్దతు..

### నాయీ బ్రాహ్మణ సంఘం ఏకగ్రీవ తీర్మానం



జీఎంఆర్‌ను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, అక్టోబర్ 17,ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని నాయి బ్రహ్మణ సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసింది. పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించి, ఏకగ్రీవ తీర్మానం కాపిని అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కుటుంబాలు ఏకగ్రీవంగా తెలపడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ నాయకత్వంలో నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం పెద్దపీట వేయడంతో పాటు, హెయిర్ సెలూన్లకు ప్రతి నెలా 250 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు బీసీ బంధు పథకం ద్వారా అర్హులైన వారందరికి స్వయం ఉపాధి కోసం రూ. లక్ష ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, గూడెం మధు సూధన్‌రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షులు శ్యామ్, ఉపా ధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వినోద్, నారాయణ, చంద్రయ్య, నర్సింగరావు, వెంకటేష్, నిరంజన్, దినేష్‌కుమార్, విష్ణు, పద్మనాభం, శివ తదితరులున్నారు.

## ఎన్నికల నిర్వహణపై అధికారులకు అవగాహన ఉండాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా తదితరులు

**నర్సాపూర్, అక్టోబర్ 17.ప్రభాతవార్త:**
ఓటింగ్ యంత్రాలు, ఎన్నికల నిర్వహణపై ఎన్ని కల అధికారులకు అవగాహన ఉండాలని మెదక్‌జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు.మంగళవారం నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలోని బివిఆర్‌ఐటి కళాశాలలో సెక్టోరియల్, నోడల్ అధికారులకు, పోలింగ్ సిబ్బం దికి శిక్షణ కార్యక్రమాన్ని మాస్టర్ ట్రైనీలతో శిక్షణ నిర్వహించారు. సెక్టోరియల్ నోడల్, పోలింగ్ అధి కారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారు లకు ఓటింగ్ యంత్రాలపై ఎన్నికల నిర్వహణలోని ప్రతి విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లోకి ఫోన్‌లకు అనుమతి లేదన్నారు. ఈసిఐ ఆదరైజ్‌డ్ పొందిన విలేకరులకే అనుమతి ఉందని తెలిపారు. ఈవిఎంలను సిద్ధం చేయడం, పోలింగ్ నిర్వహణ, ఈవిఎంల రవాణా, మాక్ పోలింగ్, రూట్ ఆఫీసర్ తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరించారు.
పోస్టల్ బ్యాలట్ నిర్వహణ ఎలా చేయాలో డెమో రూపంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, ఎలక్ట్రిసిటీ, టాయి లెట్స్, షామియాన, మౌలిక వసతులు, వికలాంగు లకు ర్యాంప్‌ల ఏర్పాటు, ప్రతి భూత్ లెవల్ అధికారి పరిధిలో కనీసం 50 మంది యువతను ఎంపిక చేసి సివిజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకునేల ఏర్పాట్లు, యాప్‌పై అవగాహన కార్యక్రమాలు జరుగుతు న్నాయి.
ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర, నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు, అధికారులు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## స్ట్రాంగ్‌రూంలను పటిష్టంగా ఏర్పాటు చేయాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**హుస్నాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :**
శాసనసభ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగం గా నవంబర్ 30న నిర్వహించనున్న ఎన్నికలకు సం బంధించిన బ్యాలెట్ బాక్సులను భద్రపరచే స్టాంగ్ రూంలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులకు సూచించారు. మంగళవారం హుస్నా బాద్‌లో పర్యటించిన ఆయన ముందుగా సమీకృత కార్యాలయ సముదాయాన్ని సందర్శించగా స్థానిక ఆర్‌డివో బెన్‌షాలోమ్, తహసీల్దార్ రవిందర్‌రెడ్డిలు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యాలయ సముదాయంలో నీరు, విద్యుత్, ఇంటర్‌నెట్ కనెక్షన్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రిక్ కనెక్షన్‌లో ఎక్కడా వైర్లు బయట కనిపించకుండా అమర్చాలని, రికార్డులు, ఫైల్స్ కిందపడకుండా చూసుకోవాలన్నారు. ఏర్పాటు చేసిన ఎలక్షన్ సెల్, ఎంసిసి రిపోర్టింగ్ సెల్ కంప్యూ టర్‌లో ఓటర్ల వివరాలను స్వయంగాచూశారు. ఎన్ని కల అధికారి కార్యాలయంలో అధికారులకు ఎన్నికల ప్రక్రియ గురించి వివరించారు.రిచెక్ యువర్ ఓట్ క్యూఆర్ కోడ్‌లో స్వయంగా స్కాన్ చేసి యాప్ అందించే వివరాలు తెలుసుకున్నారు.సిబ్బంది ఎవరికి కేటాయించిన పనిపై వారు కచ్చితంగా అవ గాహన కలిగిఉండాలన్నారు. అనంతరం పట్టణ శివారులోని మోడల్(ఆదర్శ) పాఠశాలలో ఏర్పాటు చేసే ఎన్నికల స్ట్రాంగ్‌రూమ్‌తో పాటు పంపిణీ కేంద్రాలను స్వయంగా పరిశీలించి స్ట్రాంగ్‌రూంలో విద్యుత్ సౌకర్యంతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు తో పాటు పటిష్టబందోబస్తు ఏర్పాటు చేయాలని ఆర్‌డివోకు ఆదేశించారు.అక్కడ ఉంటే టాయిలెట్స్ ఎప్పుడు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాల న్నారు. ఈవిఎం మిషన్లు రాగానే ఎలాంటి ఆటంకాలు ఎదురవకుండా పోలీస్ అధికారులతో బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.



అల్లాదుర్గంలో వృధాగా స్తంబానికి వెలుగుతున్న వీది దీపాలు

## పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు

### పట్టించుకోని పాలకవర్గం...కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

**అల్లాదుర్గం, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని గడిపెద్దాపూర్, ముస్లాపూర్, ముప్పారం, గొల్లకుంట, రాం పూర్‌లతోపాటు అల్లాదుర్గం మేజర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసి వీధిదీపాలు రెండునెలల నుండి పట్టపగలు వెలుగుతున్నాయి. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని ప్రభుత్వ అధికారులు చెబుతున్నా కిందిస్థాయి అధికారుల్లో ఎలాంటి చలనం లేకుండా వ్యవహరిస్తున్నారు. పట్టపగలు వెలుగుతున్న విద్యుత్ దీపాలపై జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అల్లాదుర్గం గ్రామ సర్పంచ్, కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సమ స్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ చేశారు. రెండు నెలల నుండి విద్యుత్ దీపాలు రాత్రి, పగలు తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. ఎప్పటికైనా సంబంధిత అధికా రులు స్పందించి విద్యుత్ పొదుపుగా, సమయానికి వాడుకునేలా చూడా లని వివిధ గ్రామాల ప్రజలు కోరారు.

## దేశానికే ఆదర్శం తెలంగాణ సంక్షేమ పథకాలు

### మంత్రి తన్నీరు హరీష్‌రావు



ఏకగ్రీవ తీర్మానం అందజేస్తున్న చర్లఅంకిరెడ్డిపల్లి ముదిరాజ్‌లు

**చిన్నకోడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశానికే అదర్శంగా నిలుస్తున్నాయని..ఇది కేవలం సిఎం కెసిఅర్‌తోనే సాధ్యమవుతుందని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు తమ మద్దతు మంత్రి హరీష్‌రావుకేనని మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏకగ్రీవ తీర్మా నం చేసి అందించారు.ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సిఎం కెసిఅర్ అశీస్సులతో సిద్దిపేటను జిల్లా చేసుకోవడంతో పాటు గోదావరి జలాలు, మెడికల్ కాలేజీ, వెయ్యి పడకల అసుపత్రి, రైలును తేచ్చుకోవడం జరిగిందన్నారు. సిద్దిపేటలో జరిగిన అభివృద్ధితోనే ప్రజల్లో గౌరవం పెరిగిందన్నారు. సిఎం కెసిఅర్ నిరంతరం రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా అమ్మవారు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 17,ప్రభాతవార్త:** శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుపండుగగా జరుగుతున్నాయి. చిన్నశంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామంలో వెలసిన శ్రీ దుర్గాదేవి అమ్మవారు మూడవరోజు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలలో భాగంగా మూడవ రోజు అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రాయరావు చెరువులో బతుకమ్మ ఘాట్ ఏర్పాటు

**నర్సాపూర్, అక్టోబర్ 17.ప్రభాతవార్త:** నర్సాపూర్ రాయరావు చెరువు లో తెలంగాణ సాంప్రదాయమైన బతుకమ్మ పండగ సందర్భంగా నర్సా పూర్ పురపాలక సంఘం ఇధ్వర్యంలో రాయరావు చెరువు సమీపంలో బతుకమ్మ ఘాట్ ఏర్పాట్ల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నర్సా పూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ ఆదేశాల మేరకు మున్సిపల్ శానిటేజర్ సూపర్‌వైజర్ సల్లమురళీ అధ్వర్యంలో మున్సిఫల్ సిబ్బందిచే బతుకమ్మ ఘాట్ ఏర్పాట్ల పనులుచేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా రాయరావు చెరువుపక్కన విశాలంగాఉన్న భూమిని చదును చేస్తున్నారు. చెత్తాచెదారం లేకుండా అంతా పరిశుభ్రం చేయడం జరుగుతుంది. బతుకమ్మ పండగ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆటలు ఆడేందుకు వీలుగా ఏర్పాట్లను చేయగా చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి కూడ తగిన ఏర్పాట్లను చేయడం జరుగుతుంది.ఈ చెరువులో ఎవ్వరికి ఎటువంటి ప్రమాదం జరుగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని మున్సిపల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు.



నర్సాపూర్ రాయరావు చెరువులో బతుకమ్మ ఘాట్ ఏర్పాట్ల పనులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

## మాజీ జడ్పీటీసీ తూం అంజిరెడ్డి మృతి

**కొండపాక, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ఉమ్మడి కొండపాక మండలం మాజీ జడ్పీటీసీ తూం అంజిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతు మంగళ వారం స్వగ్రామంలో మృతి చెందారు. దాదాపు 30 సంవత్సరాలు రాజకీయల్లో క్రీయశీలకంగా పనిచేసి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేసేవాడని గ్రామస్తులు తెలిపారు. నాలుగు పర్యాయాలుగా కుకునూరుపల్లి మేజర్ గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా వ్యవహరించాడు. అతని మృతిపట్ల మండల నాయకులు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఎంపిపి సుగుణ దుర్గయ్యకు పితృ వియోగం

**కొండపాక, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య తండ్రి, ఎంపిపి సుగుణ మామయ్య ర్యాగల్ల సోమయ్య మంగళవారం అనారోగ్యంతో స్వగ్రామంలో మృతి చెం దాడు. నాయకులు, పార్టీ కార్యకర్తలు ఆయన మృతిపట్ల సానుభూతి వ్యక్తం చేశారు. ఎంపిపి సుగుణ దుర్గయ్యలను పరామర్శించారు.





భూలక్ష్మి ఆలయం వద్ద కిక్కిరిసిన భక్తులు, 1వ వార్డు బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు





సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లిలో దేవి నవరాత్రి ఉత్సవం సందర్భంగా పూజలు నిర్వహించిన వైష్ణవిమాత యూత్ అసోసియేషన్ నిర్వాహకుడు విక్కిగుప్తా, ఇతర సభ్యులు, మాతా జాగరణ్‌కు బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను ఆహ్వానిస్తున్న దృశ్యం

# నగరమంతా శరన్నవరాత్రుల ఉత్సవాలు



అమ్మవారికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

**శ్రీమహాంకాళీ అమ్మవారికి పూజలు చేసిన కాలేరు**

**హైదరాబాద్..** దసరా శరన్నరాత్రి ఉత్సవాల సందర్భంగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేట ర్ పద్మావతి వెంకట్‌రెడ్డి మంగళవారం అంబర్‌పేటలోని ప్రఖ్యాత మహాంకాళీ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహాగౌరిదేవి అవతారంలో అమ్మవారిని దర్శించుకున్న కాలేరు**

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి నిర్వహిస్తున్న దేవిశరన్నరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం 3వ రోజు శ్రీమహాగౌరిదేవి అవతారంగా మహాంకాళి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయంలో ఉదయం అమ్మ వారికి అభిషేకం, అలంకరణ, దుర్గా హోమాలు జరిగాయి. అలాగే లక్ష కుంకుమార్చన కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. అనంతరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, పద్మావతి డిపిరెడ్డి, నారాయణ స్వామి, డిపి రెడ్డి పాల్గొన్నారు. వీరిని సేవా సమితి అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్ ఘనంగా సత్కరించారు. అలాగే వైస్-ఛైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, పి.గిరిధర్‌గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి : జంపనప్రతాప్**

**కంటోన్మెంట్..** భక్తి శ్రద్ధలతో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. శరన్నవరాత్రి వేడుకల్లో బాగంగా బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు అజిత్ కళ్యాణ్,ప్రేమ్ మురాజ్, రామారావు, జహంగీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**బేగంబజార్..** దేవిశరన్నరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని పలు దేవాలయాలు ఏ వీధి చూసినా ఏవాడ చూసిన అమ్మవారి పాటలు,పూజల కళకళలాడుతు న్నాయి. పరిసర ప్రాంతాలు అధ్యాత్మిక ప్రభావం కనిపిస్తున్నాయి. నాంపల్లి నియోజకవర్గం రెడ్‌హిల్స్ డివిజన్ పరిధిలోని లక్ష్మిదేవి పెద్దమ్మ టెంపుల సభ్యులు నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌కు ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్ అగర్వాల్,సభ్యులు విమల్‌చంద్, సురేష్‌కుమార్, సుశీల్‌కుమార్,సాయినాథ్,అర్జున్‌సింగ్,రాజ్‌కుమార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**అఫ్జల్‌గంజ్..**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాలలో నిర్వాహకులు ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాలకు భక్తులు భక్తిశ్రద్దల తో పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.రాత్రి వేళల్లో మాతా జాగరణలు, భజనలతో పాటు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు గాను ప్రణాళికలు చేస్తున్నారు. బేగంబజార్,గౌలిగూడ,గోషామహల్,చాక్నవాడి ప్రాంతాలలో దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలను ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్నారు.పురానాపూల్ స్వామివివేకానందనగర్ కనకదుర్గ దేవాలయంలో ఉదయం, రాత్రి వేళ్లలో ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ అమ్మవారికి కుంకమార్చన పూజలను చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణి చేస్తున్నారు.దసర శరన్న నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్దలమధ్య జరుగుతున్నాయి. ముస్లీం జంగ్ పూల్ వద్ద ఉన్న చారిత్రాత్మకమైన భూలక్ష్మి దేవాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించేందుకుగాను నగరంలోని పలు ప్రాంతాలలో నుంచి తెల్లవారు జామునుంచే భక్తులు తరలివచ్చి ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి పూజలు చేస్తున్నారు.

## సికింద్రాబాద్‌లో ఘన విజయం సాధిస్తాం

**డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**



ఇంటింటికి వెళ్లి ప్రజలను ఓట్లు వేయాల్సిందిగా కోరుతున్న పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: సికింద్రాబాద్‌లో ప్రజారంజకమైన పరిపాలన అందించిన తాము రాజకీయాలకు అతీతంగా3 సంక్షేమ పథకాలను అమలు జరిపామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు. తన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం బౌద్ధనగర్ డివిజన్‌లోని అంబర్‌నగర్, అశోక్‌నగర్, సంజీవపురం తదితర ప్రాంతాలలో పెద్దసంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ తమకే ఓటు వేయాలని అభ్యర్థించారు. పద్మారావు గౌడ్ పాదయాత్ర సందర్భంగా స్థానికులు సానుకూలంగా స్పందించి తమ మద్దతును ప్రకటించారు. ఎన్నికల్లో పద్మారావు గౌడ్‌ను గెలిపించుకుంటామని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని వివిధ బస్తీల ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ చేయని వాగ్దానాలను కూడా నెరవేర్చామని, ఎన్నికల్లో హామీ ఇచ్చి మరిచిపోయే రోజుల్లో తాము ఏ హామీ ఇవ్వకుండా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామలహేమ, ప్రసన్నలక్ష్మి, కందిశైలజ, నేతలు కిషోర్‌కుమార్, కిరణ్‌కుమార్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో పదిస్థానాల్లో సోషలిస్టు పార్టీ పోటీ

సైఫాబాద్, అక్టోబరు 17 ప్రభాతవార్త: నిరుపేద, సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త రాజకీయ సంస్కృతిని నెలకోల్పేందుకు సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కమిటి కృషి చేస్తుందని రాష్ట్ర నూతన వ్యవస్థాపక అధ్యక్షుడు బోద్రామోని పురుషోత్తం చెప్పారు. ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాలు అందించడమే తమ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ కమిటి ఆవిర్భావ సభలో ఆయన ప్రసంగించారు. లోక్‌నాయక్ జయప్రకాష్‌నారాయణ్ వంటి గోప్ప సోషలిస్టు నాయకులు 1934లో సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాను స్థాపించారని, ఇప్పటికి కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తింపుతో జాతీయ రాజకీయ పార్టీగా కొనసాగుతున్నదని, తెలంగాణ రాష్ట్రంలో ఈ పార్టీకి ఇప్పటి వరకు రాష్ట్ర కమిటీ ఏర్పడలేదని, సోషలిస్టు భావాలు కలిగిన సమూహాలు అన్ని కలిసి నేడు రాష్ట్రంలో కొత్తగా కమిటిని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సభకు ఈ.రాజేష్ అధ్యక్షత వహించగా, సభలో ఆర్.ఝాన్సీ, సుజాత, ఎస్.కె.అడమ్, కె.నర్సింహా, మారం రామస్వామి, వెంకటస్వామి, సురేష్‌పటేల్, సంధ్య, రాణి, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా : మంత్రి తలసాని



మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన రాంగోపాల్ పేట్ డివిజన్ యువకులు

అడ్డగుట్ట, అక్టోబర్ 17 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. రాంగోపాల్ పేట్ డివిజన్ వెంగల్ రావ్ నగర్‌కు చెందిన పలువురు బిజెపి యువకులు మంగళవారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో మంత్రి తలసాని సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి కండువలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ పేట్ డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొనగా బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సాయినాథ్ రవికుమార్,సాయి, దీపక్, సందీప్, సన్నీ, ఉదయ్, అఖీల్ పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**

ధర్నాచౌక్, అక్టోబర్ 17, ప్రభాతవార్త: పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే టీడీపీ లక్ష్యమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. మంగళవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి, అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తి నేడు బడుగు బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలో 119 స్థానాలలో తెలుగుదేశం పార్టీ పోటీలో ఉంటుందని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధినాయకత్వం ఈమేరకు నిర్ణయం తీసుకోవటం హర్షనీయమని అన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ కలసి కట్టుగా పనిచేసి, అధికారపార్టీకి, ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, పెద్దోజు రవీంద్రాచారి పాల్గొన్నారు.

## మంగళగౌరిగా కట్ట మైసమ్మ



ధర్నాచౌక్, అక్టోబర్ 17, ప్రభాతవార్త: లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ అమ్మవారు మంగళవారం మంగళగౌరిగా దర్శనమిచ్చారు. దేవాలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మూడవరోజు అమ్మవారిని మంగళగౌరిగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

## అంతర్జాతీయ జానపద కళారత్న పురస్కార ప్రదానం

రవీంద్రభారతి, అక్టోబరు 17 ప్రభాతవార్త : తెలంగాణ మలిదశ ఉద్యమంలో కాళ్లకు గజ్జలుకట్టి గోసిగొంగడి వేసుకొని ఊరూరా తిరుగుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను తన సొంత పాటల ద్వారా ప్రజలకు సులువుగా అర్ధమయ్యేరీతిలో ఆడిపాడి చైతన్యపరిచి రాష్ట్ర సాధనలో తనవంతూ ప్రత్యేకతను చాటుకొని, రాష్ట్రమేర్పడిన తర్వాత తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడుగా, అంతకుముందు కొంతకాలం రవీంద్రభారతి ప్రజాసంబంధాల అధికారిగా సేవలందించి అందరి మన్ననలను పొందిన ప్రముఖ కళాకారుడు భస్మోజు విద్యానందాచారికి అమెరికా దేశంలోని క్యాన్సస్ సిటీ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ కెసిటిసిఎ క్యాన్సస్‌లోని సిటీ హిందూ టెంపుల్ అండ్ కల్చరల్ సెంటర్ వద్ద కన్నులపండువగా అంగరంగ వైభవంగా నిర్వహించిన బతుకమ్మ సంబరాల వేదికపై బతుకమ్మ పాట, ఆటలకు పాలమూరు రేమద్దుల మట్టి బిడ్డ విద్యానందాచారికి అవకాశమివ్వడమే కాకుండా ఆయన జానపద కళాసేవకు గుర్తింపు, మరింత ప్రోత్సాహకంగా అంతర్జాతీయ జానపద కళారత్న పురస్కారంతో ఘనంగా సత్కరించడం యావత్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం. ఈ కార్యక్రమంలో సెనేటర్ ఉష, సంస్థ వ్యవస్థాకుడు రాజు చీదెళ్ళ, ఛైర్మన్ బిందులత చీదెళ్ల ప్రధాన కార్యదర్శి మహతి, కోశాధికారి సందీప్, కెసిటిసిఎ కార్యవర్గ సభ్యులు తదితర ప్రముఖులు పాల్గొని భస్మోజు విద్యానందాచారికి శుభాభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

జీడిమెట్ల, అక్టోబర్ 17, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు, రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో హ్యాట్రిక్ విజయం తథ్యమని ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్‌లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే కెపి వివేకానంద్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు, ఎన్‌టిఆర్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇబ్రహీం ఖాన్ ఆధ్వర్యంలో సయ్యద్ జమీర్ వారి బృందం కాంగ్రెస్ నుండి సుమారు 150మంది పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్‌నబి, అంజత్ ఖాన్, అజి సల్మాన్, ఉపేందర్, సుమీర్, సోహెల్, మోసిన్, కాజా, ఇస్మాయిల్, హుస్సేన్ అలీ, రమేష్, రాజులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, రషీద్‌బేగ్, పర్శ శ్రీనివాస్, సుంకరి చందు, మహేష్, తెలంగాణ సాయి, జునైద్, లక్ష్మణ్, హమీద్, మౌలానా, మహిళా నాయకురాళ్ళు, పార్వన, షమీమ్, మామ, సుజాత, పార్వతి, ఊర్మిళ, ఎన్‌టిఆర్ నగర్ సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్‌గౌడ్, తాహెర్, వీరేష్, ఉపేందర్, శ్రీనివాస్‌గౌడ్, హాజీ, సల్మాన్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి ఆటోలకు ఇవ్వాలి : కమిషనర్



బండ్లగూడ కార్పోరేషన్‌లో తడి,పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని డబ్బాలు పంపిణీ చేస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

నార్సింగి, అక్టోబర్ 17 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని ప్రజలంతా తమ ఇళ్లలోనే తడి,పొడి చెత్తలను వేరు చేసి ఆటోలలో వేయాలని కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని 6,7,8 డివిజన్ల పరిధుల్లో శానిటేషన్ ఇంచార్జి ఇన్‌స్పెక్టర్ నరేష్‌తో కలిసి కమీషనర్ పర్యటించారు. పలువురికి తడి,పొడి చెత్తలను వేరు చేసేందుకు గాను డబ్బాలను ఉచితంగానే అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు, చెత్త నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. నీరు, చెత్త ఎక్కడ నిలువ ఉంటే అక్కడ దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులైన డెంగ్యూ, చికెన్‌గున్యా, టైఫాయిడ్ వంటి వాటిని వ్యాపింపచేస్తాయని హెచ్చరించారు. పరిశుభ్రతను పాటిస్తే 80.శాతం వరకు అంటు రోగాలు దూరం అవుతాయన్నారు. ఇళ్లలోనే చెత్తను వేరు చేసి ఆటోల్లో వేయాలని, రోడ్లపై వేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు సురేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ ప్రొఫెసర్ పి.బి కవికిషోర్‌కు అరుదైన గౌరవం



తార్నాక, అక్టోబర్ 17 ప్రభాతవార్త: అమెరిక కాలిఫోర్నియాలోని స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం ప్రచురించిన ప్రపంచ ప్రముఖ శాస్త్రవేత్తల జాబితాలో ఓ.యూ ప్రొ.పి.బి.కవికిషోర్‌కు దక్కింది. సైటేషన్ కౌంట్,హెచ్ ఇడెక్స్, ఐటెన్ ఇండిక్స్ సహా 44 పరిశోధనా అంశాల ఆధారంగా ప్రపంచంలోని శాస్త్రవేత్తలలో టాప్ 2శాతం జాబితాను స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం రూపొందించిన జాబితా విడుదల చేసింది. ఓ.యూ జెనెటిక్స్ విభాగంలో అనుబంధ ఆచార్యుడిగా పనిచేస్తున్న ప్రొ.కవికిషోర్ ఈ జాబితాలో ఉన్నారు. జెనెటిక్స్ రంగంలో పరిశోధనలకు గాను ప్రొ.కవికిషోర్ ఓ.యూకు గర్వకారణమని ఓ.యూ వైస్ చాన్సలర్ దండెబోయిన రవీందర్ యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు. రవికిషోర్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కాగా ప్రొ.కవి కిషోర్ గతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక విశిష్టతలను దక్కించుకున్నారు. ఓ.యూ నుంచి సుమారు 300లకు పైగా పరిశోధనా పత్రాలను ప్రచురించారు.

## తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ అన్ని స్థానాల్లో పోటి

**40 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన**

సైఫాబాద్, అక్టోబరు 17 ప్రభాతవార్త: సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా అన్ని స్థానాల్లో పోటిచేస్తుందని ఫ్రంట్ ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 40 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఈ సందర్భంగా ఫ్రంట్ ఛైర్మన్ అజయ్‌కుమార్, వైస్-ఛైర్మన్, నాయకులు వలిగి ప్రభాకర్ ఎరుకల, అంసోల్ లక్ష్మణ్ తదితరులు మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టి, సబ్బండ వర్గాల ప్రజలు పోరాడి సాధించుకున్న తెలంగాణ దొరల చేతిలో బంధిగా మారిందని, కల్వకుంట్ల కుటుంబం తొమ్మిదన్నర సంవత్సరాలు సబ్బండ వర్గాల ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుల సొమ్మును కెసిఆర్ కుటుంబం దోపిడి చేసిందని ఆరోపించారు. సామాజిక తెలంగాణ సాధించడమే తమ లక్ష్యమన్నారు. జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి రంగాలలో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ ఫ్రంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## దసరా సందర్భంగా బస్సు ప్రయాణికులకు బహుమతులు

కంటోన్మెంట్, అక్టోబర్ 17 ప్రభాతవార్తః దసరా పండుగ సందర్భంగా టీఎస్‌ఆర్‌టీసీ బస్సులో ప్రయాణం చేసిన వారికి ఎండీ సజ్జనార్ బహుమతులు గెలుచుకునే అవకాశం కల్పించారు. ఈనెల 18నుండి 30వరకు ఆర్టీసి బస్సులో ప్రయాణం చేసి బస్ దిగే సమయంలో బస్సు టికెట్ వెకకాల పేరు,ఫోన్ నెంబర్, అడ్రస్ రాసి బస్‌స్టేషనలో, ముఖ్యమైన ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్‌లలో ఉన్న డ్రాప్‌బాక్స్‌లో వేసిన వారిలో 5మంది పురుషులు, 5 మంది మహిళలకు బహుమతి గెలుచుకునే అవకాశం కల్పించారు. కంటోన్మెంట్ డిపో ఆధ్వర్యంలో బ్లూసీ పాయింట్‌లో బాక్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినయోగించుకోవాలని డిపో మేనేజర్ రామ్‌మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. పైన తెలిపిన తేదీలలో ప్రయాణించిన వారికి మాత్రమే ఈ అవకాశం వర్తింస్తుందని పేర్కొన్నారు.

## ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలను ఉప కులాలకు కేటాయించాలి

**ఎస్సీ57 ఉపకులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి**



సమావేశంలో మాట్లాడుతున్న బైరివెంటేశం మోచి తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికలల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ,రిజర్వుడ్ స్థానాల్లో దలిత ఉపకులాలకు నాయకులకు సీట్లు కేటాయించాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేష్ మోచి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్,కాంగ్రేస్, బిజెపి, టిజెఎస్ ,ఎంఐఎం పార్టీ నాయకులను ఉపకులాల ముఖ్యనాయకులతో కలిసి ఎస్సీ ఉపకులాల ప్రధాన సమస్యలను తమ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించాలన్నారు. 75ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అందక దళిత ఉపకులాలకు అన్యాయానికి గురవుతున్నారని ఈసారైనా అన్ని పార్టీలు రిజర్వ్‌డ్ అసెంబ్లీ స్థానాల్లో ఆరు స్థానాల్లో దళిత ఉపకులాలకు కేటాయించాలని అన్నారు. ప్రధానంగా ఉపకులాలకు 2వేలకోట్లతో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్, కులధ్రువీకరణ పత్రాలు ఆర్డీవో ద్వారా కాకుండా తహసీల్దార్‌ల ద్వారా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపకులాల హక్కుల పోరాట సమితి నాయకులు మటపతి నాగయ్య స్వామి బేడ జంగం, ఎత్తపు కేశవులు బ్యాగరి, నాగిళ్ల కృష్ణయ్య, మాస్టిన్ ,రంగన్న మదారి కురువ, చంద్రగిరి సత్యనారాయణ,సిరిపాటి వేణు, రవీందర్ గోసంగి, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులోకి దూకి ఆత్మహత్య



మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 17 ప్రభాతవార్త : గుర్తు తెలియని ఓవ్యక్తి చెరువులోకి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మధు కథనం ప్రకారం.. ఈ నెల 16వ తేదీ సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గుర్తు తెలియని ముప్పై సంవత్సరాలు వయస్సు గల గుర్తు తెలియని ఓ వ్యక్తి ఎర్రకుంట చెరువులోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎన్‌డిఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది, మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కలిసి మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని చెరువు నుంచి బయటకు తీశారు.మృత దేహాన్ని ఉస్మానియా మార్చురీలో భద్ర పరిచామని సిఐ మధు తెలియజేశారు. కాగా మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులు మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ 9490617267 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

**ఎమ్మెల్యే వివేకానంద్‌కు అభినందనల వెల్లువ**

నిజాంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసన సభ్యులు కెపి వివేకానంద్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం ఎమ్మెల్యే వివేకానంద్‌కి బీ ఫామ్ వచ్చిన శుభసందర్భంగా పలువరు పార్టీ శ్రేణు లు, అభిమానులు పెద్ద సంఖ్యలో అభినందనలు తెలి యజేశారు. ఈ సందర్భం గా 17వ డివిజన్ కార్పోరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఎమ్మెల్యే వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**మేనిఫెస్టో కరపత్రం ఆవిష్కరణ**

సికింద్రాబాద్, అక్టోబర్ 17 ప్రభా తవార్త: సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతో పాటు సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో తమ హయంలో చేపట్టిన ప్రాజెక్టులు, సంక్షేమ పతకాలతో రూపొందించిన కరపత్రాన్ని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఆవిష్కరించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాన్ని పంపిణీ చేశారు. కార్పొరేటర్‌లు సామలహేమ, ప్రసన్నలక్ష్మి, కందిశైలజ, నేతలు కిషోర్‌కుమార్, కిరణ్‌కుమార్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్ర గౌడ్ పాల్గొన్నారు.



ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడు గురువయ్య

## టిప్పర్ ఢీకొని కార్మికుడు మృతి

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 17 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మధు కథనం ప్రకారం.. జల్‌పల్లి,సబితా ఇంద్రారెడ్డి కాలనీకి చెందిన గురువయ్య (52) ఐటిసి సిగరెట్ కంపెనీలో సిగరెట్లు తీసుకుని షాపులకు వేస్తుంటాడు.కాగా మంగళవారం ఉదయం 11.15 గంటల సమయంలో గురువయ్య కంపెనీ నుంచి సిగరెట్లు తీసుకుని ఎక్స్ఎల్‌పై వెళుతున్నాడు.దుర్గానగర్ సిగ్నల్,చరణ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ దగ్గర సిగ్నల్ పడటంతో గురువయ్య తాను నడుపుతున్న ఎక్స్ఎల్ వాహనాన్ని ఆపాడు.అదే సమయంలో వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన టిప్పర్ (ఎపి29వి3873) గురువయ్య ఎక్స్ఎల్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో గరువయ్య ముఖానికి, కడుపుకు తీవ్ర గాయాలు అయ్యాయి.చికిత్స నిమిత్తం సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. ప్రమాదానికి కారకుడైన డ్రైవర్ శివరాంరెడ్డిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గురువయ్య కుమారుడైన భరత్ మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నవంబర్ 5న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాసభ

**విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనం ట్రస్ట్ చైర్మన్ లాల్‌కోట వెంకటాచారి**



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటాచారి, హన్మాండ్లు, మదన్మోహన్ తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త: తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాజన బహిరంగ సభను నవంబర్ 5న సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనం ట్రస్ట్ చైర్మన్ లాల్‌కోట వెంకటాచారి తెలిపారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు విశ్వబ్రాహ్మణులు సామాజికంగా రాజకీయంగా వెనబడి ఉన్నారన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యికోట్ల నిధులు కేటాయించాలన్నారు. నేత,గీత కార్మికులకు ఇచ్చినట్లే విశ్వబ్రాహ్మణులకు కూడా పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన విశ్వబ్రాహ్మణ చేతివృత్తుల వారికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ప్రతినిధులు దానకర్ణాచారి, మధన్మోహన్, వడన్ల హనుమాండ్లు, భాస్కరాచారి పాల్గొన్నారు.

## లియో సినిమాపై పూర్తి హక్కులు మావే: సినీ నిర్మాత దినకర్ రాజు

హైదరాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త: తెలుగు లియో సినిమాపై పూర్తిహక్కులు తనవేఅని ప్రముఖ సినీ నిర్మాత దినకర్‌రాజు తెలిపారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడ్వకేట్ అశోక్‌వర్ధన్, కోప్రొడ్యూసర్ లాజరస్‌లతో కలిసి మాట్లాడారు. తాను గత 22 ఏళ్ల నుంచి సినీ ఇండస్ట్రీలో పనిచేస్తున్నానని తెలిపారు. అయితే తాను జూలై 27 ,2022న తెలుగు ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో లియో అనే సినిమాపేరుతో రిజిస్ట్రేషన్ చేసుకుని దాని రిజిస్ట్రేషన్ హక్కులను 25 జనవరి 2024 వరకు పొంది ఉన్నానని తెలిపారు. కాగా తమిళ రాష్ట్రానికి చెందిన ఒక ప్రముఖ స్టూడియో సంస్థ అదే పేరుతో తమిళ్లో రిజిస్ట్రేషన్ చేసుకుని తెలుగులో కూడా డబ్బింగ్ సినిమాగా రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతుందన్నారు. ఈవిషయంపై పలుమార్లు తెలుగు ఫిలింఛాంబర్‌ను సంప్రదించగా ఎటువంటి స్పందన లేకపోవడంలో డిస్టిక్ సివిల్ కోర్టును ఆశ్రయించానని అన్నారు. ఈనేపథ్యంలో ఆసినిమా తెలుగులో రిలీజ్ కాకుండా కోర్టు ఆర్డర్ ఇచ్చిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో శ్యాం,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ముత్యంరెడ్డి, బసవేశ్వర్‌రెడ్డి గురుస్వాముల ఆధ్వర్యంలో దివ్యజ్యోతి శబరిమలా మహా పాదయాత్రకు వెళ్లే 130.మంది అయ్యప్ప స్వాములకు మెడికల్ కిట్‌ను అందజేస్తున్న బండ్లగూడ కార్పోరేషన్ ఏడో వార్డు కార్పోరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్





చిన్నశంకరంపేటలో సమావేశమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పనిచేయాలి

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పట్టణ సర్పంచి రాజిరెడ్డి తెలిపారు. మంగళవారం చిన్నశంకరంపేటలో మాజీ సర్పంచి శ్రీమన్నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ప్రతి గ్రామానికి ప్రచారానికి కార్యకర్తలను నియమిస్తున్నట్లు వారు తెలిపారు.ప్రచార కమిటీ అధ్యక్షులుగా సాయిలును నియమిస్తున్నామని, ఆరు టీంలను ఏర్పాటు చేసి ప్రచారం చేయాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. నియోజకవర్గం అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావును బారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగా నరేందర్, రంగారావు, సత్యనారాయణ, సుధాకర్, జీవన్ తదితరులున్నారు.

## రాయవరంలో బూత్ కమిటీ నియామకం



రాయవరంలో బూత్ కమిటీని నియమిస్తున్న దృశ్యం

**కొండపాక, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల పరిధిలోని రాయవరం గ్రామంలో సర్పంచ్ పావని కనకరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల నూతన బూత్ కమిటీని ఎన్నుకున్నట్లు సర పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీని మరో సారి గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి గడప గడపకు వెళ్లి తెలియజేయలన్నారు. అందరం కలిసి పార్టీ గెలుపు కోసం కృషిచేద్దా మని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్ర మహేందర్, వార్డు సభ్యులు, నాయకులు ఎక్కల దేవి శ్రీశైలం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీలం మధుకు అపూర్వ సాగతం

### గడపగడపకు తిరుగుతూ సమస్యలను తెలుసుకున్న నీలం మధు



నీలం మధుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

**పటాన్‌చెరు, అక్టోబర్ 17,ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో మంగళవారం నీలం మధుముదిరాజ్ పాదయాత్ర ఘనంగా సాగింది. ఇంటింటికి వెళ్తూ ఆయన సమస్యలను అడిగి తెలుసు కున్నారు. మీ బిడ్డనై వస్తున్నా నన్ను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ.. పటాన్‌చెరు ఎమ్మెల్యేగా పనిచేస్తున్న గూడెం మహిపాల్‌రెడ్డి నియోజకవ్గానికి చేసిందెంటో చెప్పాలన్నారు. పదెండ్లుగా చెయ్యని పనులు ఇప్పుడు చేస్తానని, నవరత్నాల పేరుతో మెనిఫెస్టోని రిలీజ్ చేసి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాడని అన్నారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి చెప్పే బూటకపు మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. తొమ్మిదేళ్లుగా పదవీ అహంకారంతో కిందిస్థాయి నాయకులను, ప్రజలను అవమానించిన తీరు ఎవరూ మర్చిపోలేదని చెప్పారు. ఈ ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పి ఇంటికే పరిమితం చేయడానికి ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా ఎన్ఎంఆర్ యువసేన స్థాపించి ప్రజలకు ఎన్నో సేవలు చేపట్టానని తెలిపారు. నేను గేలిస్తే ప్రజలే నాయకులనీ అన్నారు. అదేవిధంగా వెంటనే గుడ్ మార్నింగ్ పటాన్‌చెరు అంటూ ఒక కార్యక్రమం చేపడతానని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని ప్రమాణం చేశారు. పటాన్ చెరులో ఒక ఉచిత ప్రవేటు ఆసుపత్రిని కలిపిస్తానని, ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి, ఇంటి స్థలాన్ని అందచేస్తానని, హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో మౌళిక సదుపాయాల అభివృద్ధి, విద్య మరియు ఆరోగ్య సంరక్షణ, ఉపాధి అవకాశాలు, పర్యావరణ పరిరక్షణ, స్థానిక పాలన మరియు భాగస్వామ్యం అనే హామిలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లోగెలువగానే ఈ హామిలను నేరవెరుస్తానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, మహిళలు, యవకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత హామీలతో పేదలకు మోసం

### నర్సాపూర్ ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్

**నర్సా పూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** తొమ్మిదేళ్ళ పాలనలో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా కొత్త హామీల పేరుతో పేద ప్రజలను మోసం చేయడం విడ్డూరంగా ఉందని నర్సా పూర్ ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్ ఆరోపించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డులు ఇవ్వలేనోడు సన్నబియ్యం, కొత్త పింఛన్‌లు 5 వేలు ఇస్తా మని అనడం ప్రజలను మోసం చేస్తు ఓట్ల కోసమే హామీలు గుప్పిస్తున్నా రని అన్నారు. నాలుగున్నర సంవత్సరాల క్రితం రుణమాపి చేస్తానని ఇప్పటి వరకు పూర్తి చేయలేదని పైగా వడ్డీ భారం రైతులపై వేసినాడని తెలిపారు.రైతులపై వడ్డీ వేసినోడు మళ్ళీ నెరవేరుస్తాడని అన్న ఆలోచన మానుకోవాలన్నారు. ఎరువుల ధరలు పెంచినోడు ఎరువులను ఉచితంగా ఇస్తాననడం, నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసినోడు నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నాడని విమర్శించారు.ఉన్నఉద్యోగులకు జీతాలు సరిగా ఇవ్వలేని ప్రభుత్వం పిఆర్‌సి , డిఏ ఇస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు.మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ప్రజలకు ఉచిత హామీలు ఇచ్చి మభ్యపెట్టడమేనన్నారు.9 సంవత్సరాలు జూటా మాటలతోప్రజలను మోసం చేసిండని మళ్ళీ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ప్రజలను కోరారు. ఇచ్చిన హామీలు నేరవేర్చలేదుసరికదా కొత్త హామీలతో వస్తున్నాడని ప్రజలు ఆలోచించాలని నర్సా పూర్ ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్ అన్నారు.

## దుర్గామాతకు పూజలు

**నర్సా పూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామంలో దుర్గాదేవి నవరాత్రో వాల్లో భాగంగా దుర్గామాత అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. దుర్గామాత అమ్మవారిని మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారిని సైతం వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఈ గ్రామాల్లోని దుర్గామాత కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వాల్దస్ రాధామల్లేష్‌గౌడ్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈమేరకు పెద్దచింతకుంట గ్రామ దుర్గామాతా కమిటీ సభ్యులు నాగేశ్, రాజు, దుర్గేశ్, పి.రాజు, జి.దుర్గేశ్ తదితరులు పాల్గొనగా కాగజ్ మద్దూర్‌లో దుర్గామాత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగకు ఊరెళ్తున్నారా..తస్మాత్ జాగ్రత్త : సీఐ టంగుటూరు శ్రీను

**వికారాబాద్,అక్టోబర్ 17, ప్రభాతవార్త:**
దసరా పండుగ వచ్చేస్తుందంటే అందరి ఇండ్లల్లో ఆనందం వెల్లువిరుస్తుంది. ఇంటినిండా బంధువులతో ఆనందంగా గడపాలని సొంత ఊరికి బయల్దేరేందుకు సిద్దమవుతూన్నరా..అయితే...తస్మాత్ జాగ్రత్త..! అంటున్నారు పట్టణ సీఐ టంగుటూరు శ్రీను. దసరా పండుగకు ఊరెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ..సీఐ శ్రీను ప్రభాతవార్త ప్రతినిధి ద్వారా పలు సూచనలు, సలహాలు చేశారు. సొంత ఊరికి వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్ల లో భద్రపర్చుకోవాలని సూచించారు. ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని అన్నారు. సెలవు రోజుల్లో బయటకు వెళ్తున్నప్పుడు సెక్యూరిటి అలారం, మోషన్ సెన్సర్ ను ఏర్పాటు చేసుకోవడం మంచిదని తెలిపారు. ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ గల తాళము అమర్చుకోవాలని సూచించారు. తాళము వేసి ఊరికి వెళ్లవల్సి వస్తే..మీ దగ్గరలోని స్థానిక పోలీసు స్టేషన్ లో సమాచారము ఇవ్వాలని, కాలనీలో ఎవరైనా అ ుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కు సమాచారం అందించి, డయల్ 100 కు ఫోన్ చేయాలని సూచించారు. వాహనాలను ఇంటి ఆవరణ లోనే పార్కు చేసుకోవాలని, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేసి, వీలైతే చక్రాలకు చైన్స్ తో చేయడం మంచిదని పేర్కొన్నారు. నమ్మకమైన వాచ్‌మెన్‌లను సెక్యూరిటి గార్డులుగా నియమించుకోవాలని, ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలని తెలిపారు. ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలని, వాటిని సైతం గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడుతారని పేర్కొన్నారు. మెయిన్ డోర్ కి తాళం కప్ప వేసినప్పటికి అవి కనిపించకుండా కర్టెన్స్ తో కవర్ చేయాలన్నారు. బయటకు వెళ్ళేటప్పుడు ఇంటి లోపల, బయట కొన్ని లైట్లు వేసివుంటే మంచిదని తెలిపారు. ఇంటి దగ్గర మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తు ఉండమని చెప్పాలని పేర్కొన్నారు. ఇంటికి వచ్చి, వెళ్ళే దారులు..ఇంటిలోపల సీసీ కెమెరాలు అమర్చుకొని, కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో ఉంచాలని తెలిపారు. అల్మారా, కప్ బోర్డ్స్ కు సంబంధించిన తాళాలు కామన్ ఏరియా అయిన చెప్పుల స్టాండ్, పరుపులు, దిండ్ల క్రింద, అల్మారా పైన, డ్రెస్సింగ్ టేబుల్ లో, కప్ బోర్డ్స్ లో ఉంచకుండా ఇంట్లోనే రహస్య ప్రదేశం లో ఉంచాలని తెలిపారు. బంగారు ఆభరణాలు వేసుకొని ఫంక్షన్ లకు.. గుడికి వెళ్ళేటప్పుడు తగు జాగ్రతలు తీసుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మిడియాలో బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదని తెలిపారు.

కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్, వికారాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 8712670030కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# దేశం అబ్బురపడేలా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

**పెద్దేముల్, అక్టోబరు 17, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మెనిపెస్టోలో దేశము అబ్బుర పడేలా సంక్షేమ పథకాలు ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ అధ్వర్యంలో మంగళవారం మండలం లోని గొట్లపల్లి శివారులో నిర్వహించిన పెద్దేముల్, కోటపల్లి మండలాల ఎన్నికల శంఖరావంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా ఉండెందుకు సిఎం కేసిఆర్ నూతనంగా మెనిపెస్టో విడుదల చేసి ప్రజల మనసును గెలిచారని అన్నారు. నూతన మెనిపెస్టోలో ఆసరా పించన్లు రూ. 2 వేల నుంచి రూ. 5 వేలు, వికలాంగులకు రూ. 4 వేల నుంచి 6 వేలు, తెలుపు రేషన్ కార్డు కలిగిన వారికి కేసిఆర్ భీమా రూ.5 లక్షల నుంచి 15 లక్షలు, గ్యాస్ సిలిండర్ రూ. 400, అసైన్డ్ భూముల క్రమబద్ధికరణ చేయనున్నట్లు తెలిపారు. కోటపల్లి ప్రాజెక్టు అధునికరణకు రూ. 70 కోట్ల ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించినట్లు చెప్పారు. రైతు లేనిదే రాజ్యము లేదని, అందుకు రైతు సంక్షేమం కోసం కేసిఆర్ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. సంక్షేమం, అభివృద్ధి అంటెనే బిఆర్ఎస్ అని, కేసిఆర్ హ్యాట్రిక్ సిఎం కావడం ఖాయం పక్కా అని ధీమా వ్యక్తంచేశారు. రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి రికార్డు నెలకొల్పుతుందని అన్నారు. కార్యకర్తలు కలిసి కట్టుగా కృషిచేసి తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, శ్రీశైల్‌రెడ్డి, డిఎల్‌డిఏ చైర్మెన్ పి,నారాయన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజుగౌడ్, యంపిపి టి,అనురాధరమేష్, యంపిటిసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, యంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ధన్‌సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ డివై నర్సిములు, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యంపిటిసిలు, నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, రుద్రారం గోపాల్‌రెడ్డి, రుర్మాపూర్ రమేష్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

# ఎన్నికల్లో నోడల్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



నోడల్ అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**కొడంగల్,అక్టోబర్ 17ప్రభాతవార్త**
రానున్న ఎన్నికల్లో నోడల్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా అదనపు కలెక్టర్,కొడంగల్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ సూచించారు.మంగళవారం కొడంగల్ తహశీల్దార్ కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గంలోని నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల్లో నోడల్ అధికారుల విధులు, బాధ్యతలు తదితర అంశాలపై వివరించారు.ఎన్నికలకు సంభందించిన అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.అంతకుముందు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఎన్నికల్లో నిర్వహించాల్సిన బాధ్యతలపై పలు సూచనలు,సలహాలు అందించారు.అలాగే పెక్టోరియల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని కొడంగల్, కోస్గి, మద్దూర్, దౌల్తాబాద్,దుద్యాల,బొంరాస్‌పేట్,గుండుమాల్,కొత్తపల్లి మండలాల తహశీల్దార్‌లు బి.విజయ్‌కుమార్ ,వెంకటేష్,సి.విజయ్‌కుమార్, ఆనంద్‌కుమార్, ఆర్ఐలు,రెవెన్యూ సిబ్బంది,నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి : డీఎస్పీ నర్సిములు

**బంట్వారం,అక్టోబర్ 17, ప్రభాతవార్త:**
ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని వికారాబాద్ డీఎస్పీ నర్సిములు తెలిపారు. మంగళవారం బంట్వారం పోలీస్ స్టేషన్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో జరగ ఎన్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలను పాటించాలని చెప్పారు. ఎన్నికల ప్రచారాలు, సభలు సమావేశాలకు అనుమతులు తప్పక తీసుకోవాలని పేర్కొన్నారు. అందుకు సువిధ, సి-విజిల్ యాప్ లను ఉపయోగించి నిర్ణీత సమయంలో గా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఏ రాజకీయ పార్టీ నాయకులైన విద్వేషపూరితమైన వాతావరణాన్ని సృష్టించరాదని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఆయా రాజకీయ పార్టీల వారు తమ ఎజెండాలను ప్రచారం చేసుకోవాలి తప్ప, ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం సరికాదన్నారు. గ్రామాల్లో అల్లర్లు సృష్టించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల కోడ్ నేపథ్యం లో రూ.50వేల రూపాయల పైబడి నగదు, బంగారం ఆభరణాలు తదితర వాటని తీసుకపోవడం, దగ్గర ఉంచుకోవడం చట్ట ప్రకారం నేరమవుతుందన్నారు. ఒకవేళ అధిక డబ్బులు ఉన్నట్లయితే వాటికి సంబంధించిన పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. లేని పక్షంలో వాటిని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధారూరు సిఐ రామకృష్ణ, ఎస్సై ఆనంద్‌కుమార్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రభాకర్, వెంకటేశం, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్, వెంకటయ్య, నరసింహారెడ్డి, ఎల్లయ్య, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



శాంతి సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ నర్సిములు

# పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఏవైన వసతుల కొరత ఉంటే నివేధికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు జిల్లాలోని నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళిక వసతుల కల్పనపై సెక్టోరల్ అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు, భద్రతా సిబ్బందికి, ఉద్యోగులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ర్యాంపులు, ఫర్నీచర్, టాయిలెట్స్ వసతులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. పట్టణ కేంద్రాలలో మునిసిపల్ అదికారులు అవసరమైన వసతులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఏ పోలింగ్ కేంద్రం వద్ద ఏమేమి వసతులకు అస్కారం ఉందో నివేధికలు సమర్పించాలని అన్నారు. ర్యాంపుల విషయంలో ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల ప్రకారం ర్యాంపులు నిర్మించాలని, పంచాయతీ ఇంజనీరింగ్ వారు వాటి ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అదికారి సుశీందర్‌రావు, ఆర్టీఓలు, సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి



సమావేశంలో పాల్గొన్న సెక్టోరల్ అధికారులు

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు



రుద్రారంలో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

**కొడంగల్,అక్టోబర్ 17ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలను అమలు చేయడం ఖాయమని కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ అనంద్‌రెడ్డి,నాయకులు అంబయ్యగౌడ్‌లు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో 6 గ్యారెంటీల కార్డులను ప్రజలకు అందిస్తు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీల్లో ప్రధానంగా మహిళలు రూ. 500లకే గ్యాస్ సిలెండర్ పంపిణీ,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు పంటసాగు పెట్టుబడి సహాయంగా రూ.15వేలు,విద్యా వికాసం తదితర పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.

## బిజెపిలో చేరిన దత్తాయపల్లి గ్రామస్థులు

**షాద్‌నగర్, అక్టోంబర్ 17 (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం బీజేపీ పార్టీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీలో అందరు సమానమేనని పార్టీ అభివృద్ధికి కృషి చేసేవారికి సముచిత స్థానాలు దక్కుతాయని ఆయన అన్నారు. అందరు కలిసి పనిచేస్తేనే పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో ప్రవీణ్‌గౌడ్, సురేష్‌గౌడ్, శ్రీను, శ్రీకాంత్, శ్రీను, లింగం, నరేష్ తదితరులు ఉన్నారు.



పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరుతున్న నాయకులు.

## అభివృద్ధి సంక్షేమమే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటీసి మధుకర్

**మర్పల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
మర్పల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు మండల బీఆర్ ఎస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పిటీసి మధు కర్ గ్రామకమిటి అధ్యక్షులు గఫర్ మండల ఉపాధ్యక్షులు మొహా న్‌రెడ్డి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మల్లేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్ యువజన నాయకుడు మదు సీనియర్ నాయకులు ప్రభాకర్‌గుప్త రాచన్న పలువురు మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధి నూతన మేనిఫెస్టో బీఆర్ఎస్ విజయానికి సోపానాలని వారు అన్నారు. మచ్చలేని మనిషి మెతుకు ఆనందని కొందరు అబండారాలు వేసి స్వార్థరాజకీయాల కోసం పార్టీలు మారిన తమ కోరిగేది ఏమీ లేదని వారు అన్నారు. ప్రజ లకు అందుబాటులో ఉంటు మీతో నేను కార్యక్రమాలు నిర్వహిం చి ప్రతి గ్రామం తిరిగి సమస్యలు తెలుసుకున్నా ఎకైక నాయకు డు ఆనందని వారు కొనియాడారు ఈసమావేశంలో పలువురు నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు సమావేశంలో పలు గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటీసిలు గ్రామ కమిటి నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

### -కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, అక్టోబర్ 17. ప్రభాతవార్త ః**



బిఆర్ఎస్‌లో చేరిన యువకులకు పార్టీ కండువా కప్పుతున్న మంత్రి మల్లారెడ్డి

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌తో చేరుతున్నారని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ యువకులు మంగళ వారం మున్సిపల్ పరిధిలో నిర్వహించే సీఎం సభా ప్రాంగణం లో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. వారికి కండువా కప్పి మంత్రి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలం గాణలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలు లబ్ధి పొందారని, ఈ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీ నాయకులు, యువ నాయకులు, యువత బీఆర్ఎస్ లో చేరుతున్నారని, ఇది పార్టీకి శుభ పరినామమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్,మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## కుల్కచర్లలో ఎన్నికల శంఖారావం పూరించిన ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

**కుల్కచర్ల అక్టోబర్17,ప్రభాతవార్త :**



సయావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పరిగి శాసన సభ్యుడు కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు.మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని విజయచంద్ర ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేవంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చే సి మాట్లాడుతూ త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అఖండ మెజారిటీలతో బిఆర్ఎస్ పార్టి అభ్యర్థులు గెలబోతు న్నారని జోస్యం చెప్పారు..పేద ప్రజలకు,రైతులకు వివిధ వర్గాలకు దేశంలోనే ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సిఎం కేసిఆర్‌దేనని తెలిపారు.దివంగత నేత హరీశ్వర్‌రెడ్డి వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవలందించానని మరోక్కసారి ఆశీర్వదించాలని ఆయన కోరా రు.ఈ కార్యక్రమంలో ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్,జడ్‌పిటిసి రాందాస్ నాయక్,యువ నాయకుడు కొప్పుల అనిల్‌రెడ్డి,కుల్క చర్ల ,చౌడాపూర్ మండలాల అధ్యక్షులు శేరి రాంరెడ్డి,సత్తినేని సుధాకర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు కేబి రాజు,మార్కెట్ కమిటి చైర్మన్ హరికృష్ణ,ఇరు మండలాలకు చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ సర్పంచు లు,గ్రామ అధ్యక్షులు,ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతో బడుగు-బలహీన వర్గాల అభివృద్ధి

**బొంరాస్‌పేట్,అక్టోబర్17,ప్రభాతవార్త ః**
కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల కార్డు గురించి బొంరాస్‌పేట్,దుద్యాల్ మండలాల పరిధిలోని చౌదర్‌పల్లి, బురాన్‌పూర్,మెట్లకుంట,కోత్తూర్,ఏర్పుమళ్ళ,బొంరాస్‌పేట్,నాగిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో కాంగ్రేస్‌పార్టీ నాయకులు ,కార్యక ర్తలు ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారంటీల కార్డు గురించి ప్రజలకు వివరించడం జరిగింది.కాంగ్రేస్‌పార్టీ కొడంగల్ నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి టీపిసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని వారు కోరారు.కాంగ్రేస్ అధికా రంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు హమీఇచ్చిన ఆరు గ్యారంటీల ను అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తాలుక బ్లాకు అధ్యక్షులు అధ్యక్షులు జయకృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ అధ్య క్షులు వెంకట్‌రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి,మాజీ ఎంపి టీసి నరసింహనాయుడు,మాజీ సర్పంచ్ బందెయ్య,ఎచ్ఎం బాబ, రామయ్య, సుభాన్, వెంకటయ్య, అంజయ్య,శ్రీనివాస్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గామాతకు పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్ టౌన్, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):**
గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారిని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. అనంతరం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్ సౌజన్యంతో భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు నంగునూరి సత్యనారాయణ, భద్రయ్య, నోముల మహేందర్, దూబకుంట లచ్చలు, శ్రీహరి, కైలాస ప్రశాంత్, కుమార్, అయ్యప్ప దేవాలయ ఉపాధ్యక్షుడు దుర్గం తదితరులు పాల్గొన్నారు.

